SRI ARAVINDA SATHAJAYANTHI GOVT. DEGREE COLLEGE
Affiliated to Adikavi Nannaya University, NAAC – B Grade
NARAYANAPURAM, WEST GODAVARI DIST. A.P. - 534 406
Website:sasgdcnrpm.ac.in Email: narayanapuram.jkc@gmail.com

# DEPARTMENT OF TELUGU BEST PRACTICE

## COLLECTION OF TELUGU FOLK LITERATURE

### 1. OBJECTIVE OF THE PRACTICE

- To understand the importance of Folk Literature.
- To discover the greatness of folk poetry.
- To increase awareness about the language of folklore.
- To find out folk culture.
- Through the introduction of folk Literature the students learn the sentiments of the selfless, serene, pure folk.
- Students learn about the language and dialects of folklore and develop respect for them.
- Effective expression is fostered by learning and applying proverbs, which are wonderful works of folklore.
- Learn the ins and outs of swearing that are part of folk language.
- Recognize the need for conservation of endangered folklore and increase the responsibility for preservation..

### 2. CONTEXT:

There are two types of Telugu literature. The first is folklore, the second is classical literature. Folklore is created by illiterate paupers while classical literature is created by scholars. Folk Literature mirrors the sentiments of folk. Reflects folk culture. Folk Literature is a major component of folklore. Literature consists of 1) folk poetry 2) folk tales 3) folk language 4) proverbs 5) thrift stories. The purpose of this practice is to collect and preserve the hidden folklore by the students and to inform them of its significance.

### 3. THEPRACTIC :

Students get practice on the following way :

Writing and presenting a day of proverbs collected by students on the black board and they will tell in the assembly everyday. Practice by listening to the songs and stories they collect and telling them to the rest of the class in their classroom.

### 4. EVIDENCE OF SUCCESS :

We have observed a lot of improvement in students Telugu communication skills.

Learning and singing folk songs with interest. Telling folk tales to fellow students. Developing languages kills through the use of proverbs in everyday business.

We have been conducted different activities among the students to create awareness and interest in folk Literature and language.

- ✓ Lecture contests on Folklore
- ✓ Folksong contests
- ✓ Storytelling contests.

## 5. PROBLEMS ENCOUNTERED:

Initially in collecting folk songs, there were some feelings of shame and inferiority among the students in learning them.

## 6. CONCLUSION :


The source of classical literature is folk Literature. The origins of song, story, dance and art are in folklore. Such folklore is now suffering and disappearing. The onus is on this generation to preserve the folklore that has largely faded over time. It is in this context that our college students collect, preserve, and analyze folk songs, folk tales, proverbs, and folk tales found in their respective villages and surrounding villages and pass them on to fellow college students and the outside world.

**Collection of Folksongs**





**Proverb telling in College Assembly**



**Folk Literature collected by the Student**

## విద్యార్థులు సేకరించిన కొన్ని జానపద గేయాలు

## గేయాలు - వర్గీకరణ

1. పెండ్లి పాటలు
2. హాస్య గేయాలు
3. కన్నీటి పాటలు
4. వలపు పాటలు
5. భక్తి పాటలు
6. జోల పాటలు
7. కోలాటం పాటలు
8. బతుకమ్మ పాటలు
9. శ్రామిక గేయాలు

### 1. పెండ్లి పాటలు :

మానవ జీవితంలో వివాహం అనేది అన్ని విషయాల కంటే ఘనమైనది. అందుకే పెండ్లికి ముందు, పెండ్లిలో, పెండ్లి తర్వాత కూడా ఉండే ఘట్టాలను వేడుకగా జరుపుకోవడం మనకు తెలుసు. జానపదులలో నలుగు పాటలు,

మంగళ హారతి పాటలు, అప్పగింతల పాటలు మొ॥ పాటలు పాడుకోవడం ఆనవాయితీ. ఈ క్రింది మంగళ హారతిపాటలో పెళ్ళి కూతుర్ని వేళాకోళంగా ఆటపట్టించడం గమనించవచ్చు.

**' అందరాల అడగనేరదు మా పెండ్లి కూతురు**
**కొందరాల కొసరనేరదు"**

అనే పాటలో మా పెండ్లి కూతురుకి ఏమీ తెలియదు, ఏదైనా అడగాలంటే ఎంతో మొహమాటం కాని ఏమిచ్చినా తీసుకోవడానికి సిద్ధంగా ఉంటది. చివరకు నీ జుట్టు, లాంచీ, పై పంచె, కాళ్ళ చెప్పులు ఇచ్చినా వదలక తీసుకు నేరకం. అనే అర్థం వచ్చేలా ఆట పట్టించడం ఈ గేయంలో చూస్తాం.

అలాగే **'రమ్మనరే నలుగుకి నాతో నిపుడే వేగ"** అనే పాటలో పెళ్ళికి ముందు పెళ్ళి కూతురుకి నలుగు వేసేందుకు చట్టుప్రక్కల వారిని రమ్మని పిలవడం చూస్తాము. పెండ్లి తరువాత అప్పగింతలు కార్యక్రమంలో కూతురుకు జాగ్రత్తలుచెప్పేపాట

**'ఎన్నో నోములు నోసి కన్నాను కమ్మా**
**దేసదేసానికి తిరిగి పేరుతే కమ్మా**
**అత్తా మామలతోటి అనిగిమనిగి ఉండమ్మా**
**బావా మరుదుల తోటి బాటా దొలిగి ఉండమ్మ**
**ఎవరైనావింటేను ఏమనుకుందరోనమ్మా"**

అంటూ కూతురిని 'కమ్మా' అని ముద్దుగా సంబోధిస్తూ ఎన్నో జాగ్రత్తలు చెప్పే అర్థవంతమైన పాట ఇది.

## 2.హాస్య గేయాలు

నవ్వును తెప్పించే గేయాలు హాస్యగేయాలు. జానపదులకు చతురత ఎక్కువ. ఖాళీసమయాల్లోను, పనిపాటలు చేసేటపుడు చలోక్తులు విసురుకుంటూ ఆనందిస్తుంటారు. వారు మాటల్లోనే కాదు పాటల్లో కూడా హాస్యాన్ని పండించగల నేర్పు వారికుంది. మన జీవితంలో అప్పుడప్పుడు ఊహించని విధంగా విచిత్రమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి. అవి నవ్వును తెప్పిస్తాయి. అలాంటిదే ఈ క్రింద గేయంలో కూడా చోటు చేసుకుంది. ఒక పిసినారి ఆవిడ తన చీరను నేయమని సాలెవాడికి ఇచ్చింది. డబ్బుకు బదుల ఆమె ఇంటిప్రక్కన చెట్టుకు కాసిన రెండు వడపత్రి కాయల్ని వాడి మోహాన పడేసింది. సాలెవాడు మాత్రం చీర కొంగున జీవకళ ఉట్టిపడేలా కొంగ బొమ్మలను అద్దినేశాడు. కొంగున కొంగ బొమ్మలున్న ఆ చీరను గట్టుకొని కొంగల బావికెళ్ళిందట.

**' ఆ చీర గట్టుకొని కోల్**
**కొంగల బాయికెళితే**
**కొంగలన్నీ జేరె కోల్**
**కొంగంతా చింపేకోల్"**

ఈ విధముగా అనుకొనిరీతిగా పిసినారి ఆవిడకు కొంగలు తగిన శాస్తి చేసినాయి. అలాగే 'తమ్ముడా మీ అత్తగారు ఏమేమి కట్నాలు ఇచ్చిరి ముల్లులేని వాచీ పెడితే అంతే చాలు అనుకుంటివా ఆడబిడ్డ కట్నమేమో అడగలేకపోతివా" అనే పాటలో అత్తగారు ముల్లులేని వాచీ పెట్టినా, అంచులేని పంచె పెట్టినా, రాయిలేని ఉంగరం పెట్టినా ఇదేంటని ప్రశ్నించలేని కొత్త పెళ్ళికొడుకు అమాయకత్వాన్ని చూస్తే నవ్వు రాక మానదు.

అలాగే మరొక హాస్యగేయం

'అందరాల అడగనేరదు మా పెళ్ళికూతురు
కొందరాల కొనసరనేరదు
ఈ జట్టు జునపాలు కోయించి పోరాదు
సెడగొట్టి సవరాలు సేయించుకుంటాది'

అనే పాటలో పైకి ఏమీ తెలియని, అడగటం రాని అమాయకురాలులా కన్పించే పెళ్ళికూతురు మొలక ్న్న మొలతాడు, లాంచీ పై పంచె, కాళ్ళకుండే చెప్పులతో సహా ఏమీ మిగలకుండా లాగేసుకునే మాయావి నేర్పు ను చూస్తుంటే
మనకు నవ్వాగదు.

## 3. కన్నీటి పాటలు :

వీటినే ఏడుపు పాటలు అనికూడా అంటారు. జానపదులు తమకు కలిగిన బాధను పాట రూపంలో వ్యక్తీకరిస్తారు . ముఖ్యంగా ఆప్తులైనవారు, ఇష్టమైనవారు చనిపోతే ఆ బాధను వర్ణించలేము. మనదేశానికి మొట్ట మొదటి మహి ళా ప్రధాని ఇందిరాగాంధీ చనిపోయినపుడు దేశం అంతా తీరని శోకంలో మునిగిపోయింది. ఆమె మర ణించిన సన్నివేశాన్ని పాటరూపంలో వ్యక్తీకరించిన విధానం 'నీకు అన్నంపెట్టె సిక్కులోడా సాదిపెంచిందా"367 అ నే గేయంలో చూడవచ్చు. అలాగే మరొక పాటలో పరాయి స్త్రీని అలవాటైన తన భర్త తనను ఏవిధంగా హింసపె డతున్నాడో తెలియజేసేది.

## 4.వలపు పాటలు

వీనినే శృంగార గేయాలు, సరసపు పాటలు అని కూడా అంటారు. జానపదులు వలపు పాటలు అనగానే బావా మరదల్లు సరసాలు గుర్తుకొస్తాయి మనకు. అలాగే ప్రియుడు ప్రియురాళ్ళ మోటు సరసాల కూడా వాటి ని పాటల్లో వ్యక్తీకరించడం జానపదుల ప్రత్యేకత.

**'మాదిగోళ్ళ చిన్నోడు సైదులా**
**బేపనోరి సిన్నాది రాములా**
**నా దగ్గర డబ్బుంది సైదులా**
**నీ దగ్గర యీడుంది రాములా**
**మనం ఎల్లిపోదాముర సైదులా"**

అనే గేయంలో మాదిగోళ్ళ అబ్బాయి బ్రాహ్మనోళ్ళ అమ్మాయి ప్రేమించుకుంటారు. కుల పెద్దలు వీరి ప్రే మను ఒప్పుకోరు కాబట్టి లేచిపోయి గుడివాడలో కాపురం పెడతారు కాని వారిరువురి ఆహారపు అలవాట్లలో వ్యత్యాసాల కారణంగా విడిపోవడం ఈ పాటలోని కొసమెరుపు. అలాగే మరొక వలపు పాట 'కట్టవెనక కలవవత్తా వా మాలపిల్లా"22 అనే పాటలో భర్తను మోసంచేసి పరాయి మగాడితో అక్రమ సంబంధం పెట్టుకుంటుందో స్త్రీ. ప్రియుడు మాటలు విని తన భర్తను మందుబెట్టి చూపింది. కాని ప్రియుడే తనను తిరస్కరించి వద్దుపో అంటాడ ు. నువ్వొద్దంటే నేనేం చెయ్యాలి ఇప్పుడు అని అడిగితే 'చిప్ప, క్రర తీసుకొని అడుక్కొని తినుమో మాలపిల్లా" అని వెళ్ళగొడతాడు.

## 5. భక్తి పాటలు

ప్రస్తుత ప్రాజెక్టులోని భక్తిపాటలు రెండురకాలు ఉన్నాయి. అవి
1. పౌరాణికాలు 2. గ్రామదేవతా సంబంధాలు

1. పౌరాణిక గేయాలు :

'తూరుపు దేశాన ఉయ్యాలో" తుంగబద్రాసెలము ఉయ్యాలో" 39 అనే కథా గేయంలో రామాయణంలోని మాయాలేడి ఘట్టాన్ని మనసుకు హత్తుకునేలా చక్కటి పదాలతో పాటనల్లిన తీరును మెచ్చుకోకుండా ఉండలేము. సీతారాములు పర్ణశాలలో నేలమీద చిరుచాపలు పరచుకొని పచ్చీసులాడుకుంటున్నారట. ఆ సమయంలో బంగారు మాయలేడి సీతకళ్ళలో పడింది. ఆ లేడిని సొంతం చేసుకుంటే బంగారు రైకలు, చీరలు తయారుచేసుకోవచ్చు ననే స్త్రీ సహజమైన కోరిక కలిగిందట. ఎలాగైనా బంగారు లేడిని నాకు తెచ్చివ్వమని అడిగితే రాముడు అందుకు ఆసక్తిని చూపలేదు. తన కోరికను నిర్లక్ష్యం చేసినందుకు సీతకు కోపం వచ్చింది. ఎలాగైనా ఆ లేడిని నాకు తెచ్చివ్వ లేదంటే నీ చేత కాదంటే చెప్పు నేనే వేటాడి తెచ్చుకుంటా అని రాముణ్ని రెచ్చగొడుతుంది. సీత మాటలకు పౌరుషం తన్నుకొచ్చిన రాముడు దిగ్గున లేచి వేటకు బయల్దేరాడట.

**'బిగ్గునా మండాలు ఉయ్యాలో**
**దిగ్గునా లేచాడు ఉయ్యాలో**
**సంచెడు బాణాలు ఉయ్యాలో**
**సంకనా వేసాడు ఉయ్యాలో**
**లేడెంటబడ్డాడు ఉయ్యాలో"**
అద్భుతమైన వర్ణన ఇందులో ఉంది.

2. గ్రామదేవతా సంబంధమైనవి.

**' అమ్మా ఎల్లమ్మా కొండాకోనల్లోనా**
**కారడవిలోనా తల్లీ ఎల్లమ్మా "**
అనే గేయంలో ఎల్లమ్మను కొలిచేటపుడు ఆ దేవత కిష్టమైన కోడిపుంజులు, మేకపోతులు, గజ్జెలు,చీరలు సమర్పించడం, ఎల్లమ్మకిష్టమైన గవ్వలను మానెడు, అడ్డెడు, తూమెడు మొ॥ కొలతలతో కొలిచి సమరి ్పంచడం ఈ గేయంలో కన్పిస్తాయి. ఈ పాటలో జానపదుల కొలమానాలు విశేషమైనవిగా చెప్పుకొవచ్చు.

## 6. జోల పాటలు

సేకరించిన గేయాల్లో జోలపాటలకు సంబంధించి ఒక్కటే గేయం లభించింది. ఈ పాట తెలుగునాట అంతటా జానపదలోకంలో బాగా బహుళ ప్రచారంలో ఉంది.

**'జో.... ఉలూ..... లులు....లు... జోలా....**
**ఆ... జోలా.... జోలల్లాపండు"**

## 7. కోలాటం పాటలు

జానపద గేయాల్లో కోలాటం పాటలు ప్రత్యేకమైన, విశిష్టమైన ఆట పాటల మిశ్రమం అయిన కోలాటం పాటల ం జానపదులకు ఎంతో ఇష్టమైనవి. వేడుకల సమయాల్లో కోలాటం నృత్యాలు చేయించడం నేటికీ పరిపాటి.

**1. ' రెండిళ్ళ సందున కోల్ వడపత్రి చెట్టు కోల్"**

**2. 'కస్తూరి కాలువల్లో కోల్ బర్లుకాయపోతే కోల్"**

పై రెండు గేయాలు కోలాటం పాటలే అయినప్పటికీ హాస్య, ప్రధానమైనవి.

## 8. బతుకమ్మ పాటలు

జానపద స్త్రీల పాటల్లో బతుకమ్మ పాటలు ప్రసిద్ధమైన తెలంగాణా సంస్కృతికి చిహ్నమైన బతుకమ్మ పాటలు ఎన్నో పాటలు తెలంగాణ ప్రాంతంలో ఉన్నాయి.

1. 'ఆదెమ్మ ఆదెమ్మ ఓ వదిన
ఆకులో రాదెమ్మ ఓ వదిన"
2. 'యెటమీద రారాజుకు ఉయ్యాలో
ఎందరో కొడుకులు ఉయ్యాలో"
3. ' ఓ రామ రామ చరన ఊరికి ఉత్తరాన"
4. 'పూయరాని పూతపూసెటుంగుటుయ్యాలో
కాయరాని కాతగాసె టుంగుటుయ్యాలో"[21]

## 9. శ్రామిక గేయాలు

జానపదులు శ్రమ చేసుకునేటపుడు ఉపశమనం కోసం పాడుకునే పాటలు శ్రమ సంబంధమైనపాటలు.

**'సిల్కు సిల్కు వాన జంపాలో...సిత్తారివాన జంపాలో"**

అనే గేయంలో పేదరికం వలన బాలశ్రామికుడిగా మారిన తన తమ్ముడిని గురించిన ఓ అక్క ఆవేదనను తెలియజేస్తుంది ఈ పాట. అలాగే మరొక శ్రామిక గేయం

**'ఊరెనక దున్నించి ఉల్లులే నాటిరి ఉయ్యాలో**
**పాడెనక దున్నించి ఉయ్యాలో నత్తులే నాటించిరుయ్యాలో**
**చెరువెనుక దున్నించి ఉయ్యాలో చెరుకులేనాటించిరుయ్యాలో"**

ఇది కథాగేయం. అక్కమ్మ అనే మహిళారైతు యొక్క పనితనాన్ని, పాతివ్రత్యాన్ని నిరూపించే అర్థవంతమైన కథాగేయం.